క్లుప్తంగా

మండల ప్రత్యేక అధికారి తనిఖీ

నడిగూడెం : మండలంలోని శ్రీరంగాపురంలో బుధవారం జిల్లా అటవీశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి ఆకస్మికంగా పర్యటన నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో వసతులను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి డి.ప్రత్యూష, తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం : ప్రజా సమస్యలను పరిష్కరించాలంటూ బుధవారం క్విట్ ఇండియా ఉద్యమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నడిగూడెం నుంచి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు ఏనుగుల వీరాంజనేయులు, మండల కార్యదర్శి బీరవల్లి సుధాకర్‌రెడ్డి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ రాశారు. రామాపురం 190 సర్వే నంబర్ భూముల్లో వ్యవసాయ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని, వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన చట్టం, కొత్త జాతీయ సహకార విధానాన్ని రద్దు చేయాలని లేఖలో కోరారు.

రైతుబీమాకు దరఖాస్తులు

మఠంపల్లి: నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగిన రైతుల నుంచి రైతు బీమాకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏఓ శ్రీనివాస్‌తెలిపారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో రైతులనుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. దరఖాస్తుల గడువు పొడిగించేలా ఉన్నతాదికారులను విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మఠంపల్లి,పెదవీడు, వరదాపురం క్లస్టర్‌ల ఇంచార్జిలు ఏఈఓలు సునీత, త్రివేణి, శ్రావ్యాంజలి, కంప్యూటర్ ఆపరేటర్ ఎస్‌కె జమీర్ పాల్గొన్నారు.

పంచాయతీ వర్కర్ కోటయ్య మృతికి సంతాపం

మునగాల: మండలంలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీలో పంపు ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న మీసాల కోటయ్య (55) మృతిపట్ల బుధవారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పలువురు సంతాపం ప్రకటించారు. మృతుడు కోటయ్య స్థానంలో ఆయన కుమారుడు గణేష్‌ను విధుల్లోకి తీసుకోవాలని గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి ఆమోదించినట్లు కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు తెలిపారు. సభలో సామాజిక వేత్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ, నాయకులు, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడికి సన్మానం

మోతె : హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్తున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌కు బుధవారం మోతెలో ఎస్టీ సంఘం నాయకులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య శంకర్‌నాయక్, నాయకులు రమావత్ మంగ్తానాయక్, ఉన్నారు.

మేరిగ లక్ష్మి మృతి సీపీఎంకు తీరనిలోటు

మునగాల: మండలంలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకురాలు, మాజీ వార్డు సభ్యురాలు మేరిగ లక్ష్మి (55) మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు ములకపల్లి రాములు అన్నారు. అనారోగ్యంతో బుధవారం తన నివాసంలో మృతిచెందిన మేరిగ లక్ష్మి భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. లక్ష్మి సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు, వట్టెపు సైదులు, మిట్టగణుపుల ముత్యాలు, గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, నిడిగొండ శంభయ్య, బ్రహ్మం, జయరాజు, గురుమూర్తి, ములకలపల్లి సైదులు పాల్గొన్నారు.

స్నేహితుడికి చేయూత

మోతె : మోతె మండలంలో విభళాపురానికి చెందిన దామల్ల అఖిల్ తల్లి సుభద్ర క్యాన్సర్‌తో మృతి చెందడంతో బుధవారం విభళాపురం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పలువురు స్నేహితులు రూ.43,500 అఖిల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. సుభద్ర చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పొలం గట్టు పైనుంచి జారిపడి వ్యక్తి మృతి

కోదాడరూరల్ : పొలం పనులు చేస్తున్న ఓ వ్యక్తి గట్టు పైనుంచి జారిపడి మృతి చెందాడు. ఈ ఘటన కోదాడ మండలం కాపుగల్లు శివారులో మంగళవారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దొరకుంట గ్రామానికి చెందిన గోలి రామారావు (46) మంగళవారం అదే గ్రామానికి చెందిన ఓ కౌలు రైతు పొలంలో నారు వేసేందుకు కూలిపనికి వెళ్లాడు. నారు మోస్తుండగా పొలం గట్టు మీద నుంచి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య పుల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రామారావు మృతితో ఆయన కుటుంబం కన్నీటి పర్యంతమైంది.

భారీ వర్షం.. అతలాకుతలం


హుజూర్‌నగర్ సమీపంలో వేములూరి వాగు నీటిలో మునిగిన వరిపొలాలు


నేరేడుచర్ల : నర్సయ్యగూడెం వద్ద వాగును పరిశీలిస్తున్న కలెక్టర్

- పలు మండలాల్లో అలుగుపోస్తున్న చెరువులు, కుంటలు
- నీటి మునిగిన వరిపొలాలు
- రహదారులపై ప్రవహిస్తున్న వరద
- రాకపోకలకు తీవ్ర అంతరాయం
- పలు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్


చింతలపాలెం మండలం కిష్టాపురం వద్ద తెగిన ఎన్‌ఎస్పీ కాలువ

హుజూర్‌నగర్ : మండలంలో బుధవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. వేపల సింగారం, మిట్టగూడెం, శ్రీనివాసపురం, అమరవరం, లక్కవరం, హుజూర్‌నగర్ గ్రామాల మధ్య వాగులు కల్వర్టులపై నుంచి పారడంతో అధికారులు రాకపోకలను నిలిపివేశారు. లక్కవరం వద్ద వాగు ఉధృతంగా పారుతుండడంతో ప్రయాణికులను జాలర్లు వాగుదాటిస్తున్నారు. గోపాలపురం వద్ద వేములూరు వాగు పొంగి వరి పొలాలు నీట మునిగాయి.

విపత్తు నిర్వహణకు ప్రత్యేక టీములు

వర్షాల నేపథ్యంలో హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో అత్యవసర విపత్తు నిర్వహణకు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తమ సిబ్బందితో కలిసి హుజూర్‌నగర్ పట్టణంలో లోతట్టు ప్రాంతమైన 1వార్డు పరిధిలోని దద్దనాల చెరువు కాలనీలో ఒక ఇంట్లోకి నీరు రావడంతో కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్‌లు పరిశీలించారు. టౌన్ హాల్‌లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ 9032736373, శానిటరీ జవాన్ వి.శ్రీనివాస్ 7981818882, శానిటరీ జవాన్ జి.వెంకటేశ్వర్లు 9110529891 నంబర్లకు సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

మేళ్లచెరువు : మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తోంది. మేళ్లచెరువు మండలంలో బుధవారం 60 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదైంది. ఆయా మండలాల్లో చెరువులు, కుంటలు అలుగులు పోస్తున్నాయి. దీంతో రోడ్లపై వరద ప్రవహిస్తుండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో జలమయమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దొండపాడు వద్ద ఎర్రవాగు బ్రిడ్జిపైనుంచి ప్రవహిస్తుండడంతో బైపాస్ రోడ్డు కొట్టుకు పోయింది. గ్రామానికి రాకపోకలు నిలిశాయి. బుగ్గ మాధవరం గ్రామం వద్ద వాగు పారుతుండడంతో ముక్త్యాల -బుగ్గమాధవరం, వజినేపల్లి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల్లోని లోతట్టు ప్రాంతాలను బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవార్ పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి ఉన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండలంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువుల, కుంటలు అలుగు పోస్తున్నాయి. వాగులు ఉధృతం ప్రవహిస్తున్నాయి. నేరేడుచర్ల నుంచి జాన్‌పహాడ్ రోడ్డుపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు కల్వర్టుల పైనుంచి వరద పారవడంతో రాకపోకలు నిలిశాయి. కాగా నేరేడుచర్ల పరిధిలోని నర్సయ్యగూడెం వద్ద జాన్‌పహాడ్ రోడ్డుపై వాగు ప్రవాహాన్ని కలెక్టర్ తేజస్ నందన్‌లాల్ బుధవారం రాత్రి పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సురిగి సైదులు, ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, ఎస్‌ఐ రవీందర్‌నాయక్ ఉన్నారు.

చిలుకూరు: మండల వ్యాప్తంగా మంగళవారం అర్ధ రాత్రి నుంచి బుధవారం వరకు మోస్తరు వర్షం కురిసింది. వర్షపు నీటితోడు ఎడమ కాల్వ నీరు వస్తుడడంతో చిలుకూరు, నారాయణపురం, సీత్లా తండా తదితర గ్రామాల్లో వరద వరిపొలాలను ముంచెత్తింది. నారాయణపురం చెరువు అలుగు పోస్తూ నారాయణపురం - సీత్లాతండా రోడ్డు మీదుగా వరద పారడంతో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

నేరేడుచర్ల : ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్‌ఎస్‌పీ డీఈ అమరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని నర్సయ్యగూడెం వద్ద రోడ్డుపై నుంచి వెళ్తున్న వాగును ఆయన పరిశీలించారు. సాగునీటి కాల్వలకు గండ్లు పడకుండా ముందు జాగ్రత్తగా జాన్‌పహాడ్ మేజర్‌కు నీటి విడుదల నిలిపివేశామన్నారు. ఆయన వెంట సిబ్బంది నవీన్, రఘు, మోహన్‌రెడ్డి ఉన్నారు.

కలెక్టర్ పరిశీలన

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో పొంగిపొర్లుతున్న వాగును బుధవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. వాగుకు రెండు వైపుల నుంచి రాకపోకలు నిలిపివేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షానికి మండలంలో పరెడ్డిగూడెం, గారకుంట తండా గ్రామాల్లో వర్షానికి పాక్షికంగా రెండు ఇండ్లు దెబ్బతిన్నాయి. అబ్బిరెడ్డిగూడెంలోని సుభాష్‌నగర్ వెళ్లే దారిలో తాళ్లవాగుపై ఉన్న వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఆయన వెంట ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ కవిత, ఎంపీడీఓ సరోజ, ఎస్‌ఐ చలికంటి నరేష్, పీఆర్‌ఏఈ కళ్యాణి, ఆర్‌ఐ రాంబాబు, కార్యదర్శి ఆదినారాయణ ఉన్నారు.

నడిగూడెంలో సహాయక చర్యలు

నడిగూడెం : భారీ వర్షానికి నడిగూడెం చౌదరి చెరువు అలుగు పోసింది. బస్టాండ్ సెంటర్‌లో ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. వందల ఎకరాలల్లో వరిపొలాలు నీట మునిగాయి. పలు కాలనీల్లోకి నీరుచేరింది. దీంతో కోదాడ మార్కెట్ కమిటి చైర్మన్ వేపూరి తిరపమ్మ, తహసీల్దారు వి.సరిత, ఎస్‌ఐ గందమళ్ళ అజయ్ కుమార్ సహాయక చర్యలు చేపట్టారు. బరాఖత్‌గూడెంకు వెళ్లే రోడ్డును అధికారులు బ్లాక్ చేశారు. రత్నవరానికి వెళ్లే రోడ్డుకు గండి పెట్టారు.

మోతె : మండలంలో కూడలి ఏటి నుంచి వరద నీరు పాలేరు రిజర్వాయర్‌లోకి చేరుతోంది. దీంతో ఏటిపై నిర్మించిన బ్రిడ్జికి ఆనుకొని వరద ప్రవహిస్తోంది. మోతె మండలంలో పాలేరు సరిహద్దు గ్రామాల్లో సాగు చేసిన వరి పొలాలు నీట మునిగాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోతె తహసీల్దార్ వెంకన్న సూచించారు.


హుజూర్‌నగర్ : ప్రత్యేక బృందంతో ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసరెడ్డి


చిలుకూరులో నీట మునిగిన వరిపొలాలు


గరిడేపల్లి : పొనుగోడులో రోడ్డుపై పారుతున్న వరద


చింతలపాలెంలో రోడ్డుపై ప్రవహిస్తున్న వరద


నడిగూడెంలో వరద పరిస్థితిని పర్యవేక్షిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, అధికారులు


మోతె : నర్సింహాపురం వద్ద బ్రిడ్జిని తాకి ప్రవహిస్తున్న వరద

అలుగుపోస్తున్న చెరువులు

మునగాల: మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లోని చెరువులకు నీరు చేరడంతో నిండుకుండల్లా మారాయి. మొద్దులచెరువు, కలకోవ ఊరచెరువు, రేపాల, నర్సింహులగూడెం, ముకుందాపురం తిప్పాయి కుంట, ఆకుపాముల నాగులకుంట చెరువులు బుధవారం అలుగు పోస్తున్నాయి. గ్రామాల్లో వరిపొలాలు నీటమునిగాయి. మండల కేంద్రంలో వెగ్గళం రాంబాయమ్మ అనే వృద్ధురాలికి చెందిన పూరిగుడిసె గోడలు నేలమట్టం అయ్యాయి.


మునగాలలో వరిపొలాల్లోకి చేరిన వరద

మఠంపల్లిలో కలెక్టర్ పర్యటన

మఠంపల్లి: మండలంలో రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మఠంపల్లి ఊర చెరువు, చౌటపల్లి ఊర చెరువులు అలుగులు పారుతున్నాయి. దీంతో బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆయా ప్రాంతాలను పరిశీలించారు. వరద ఉధృతి నుంచి ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీఓ వెంకటాచారి, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్, ఎంఈఓ వెంకటాచారి ఉన్నారు.


మఠంపల్లి : చౌటపల్లి ఊరచెరువు అలుగును పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

విదేశీ సంస్థలతో దేశ సంపద లూటీ


కోదాడలో మోదీ, ట్రంప్ ఫొటోలను దహనం చేస్తున్న ఎస్‌కేఎం నాయకులు

కోదాడరూరల్ : స్వేచ్ఛా వాణిజ్యం పేరుతో విదేశీ బహుళజాతి సంస్థలు దేశంలో ప్రవేశించి దేశ సంపదను లూటీ చేస్తున్నాయని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డా వెంకటయ్య అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో సంయుక్తా కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపు మేరకు వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో స్వేచ్ఛా వాణిజ్యాన్ని నిరసిస్తూ విదేశీ సంస్థలు గోబ్యాక్ అంటూ ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫొటోలను దహనం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మిట్టగనుపుల ముత్యాలు, ఉదయగిరి, బొల్లు ప్రసాద్, దొడ్డా సీతమ్మ, అన్నెం పాపిరెడ్డి, పోకల సాయి, మద్దెల ప్రతాప్, శ్రీను, ప్రసాద్, వెంకన్న పాల్గొన్నారు.

బహుళ జాతి కంపెనీలను తరిమికొట్టాలి

నేరేడుచర్ల : దేశంలో బహుళజాతి కంపెనీలను తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పేర్ల నాగయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం నేరేడుచర్లలో ఏఐపీకేఎంఎస్, టీయూసీఐ ఆధ్వర్యంలో కోదాడ- జడ్చర్ల జాతీయ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంపై ట్రంప్ విధించిన 50శాతం సుంకాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్(మాస్‌లైన్) డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య, టీయూసీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు వాసా కరుణాకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అంబటి భిక్షం, మహిళా అధ్యక్షురాలు చంద్రబోయిన లక్ష్మి, రజాక్, మరియమ్మ, మల్లేశ్వరి, ఫాతిమా, మౌలాంబి తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గడం దేశానికి ప్రమాదకరం

హుజూర్‌నగర్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిళ్లకు ప్రధాని నరేంద్ర మోదీ తలొగ్గడం వల్ల మన దేశానికి చాలా ప్రమాదమని ఆల్ ఇండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ కౌన్సిల్ సభ్యుడు కొప్పోజు సూర్యనారాయణ, రాష్ట్ర నాయకుడు పల్లె వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు ఆరోపించారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జాతీయ కమిటీ పిలుపు మేరకు బుధవారం హుజూర్‌నగర్ ఇందిరా సెంటర్‌లో క్విట్ ఇండియా డే సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దేశ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మలను దహనం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, యల్లావుల రమేష్, పి.వాసుదేవ రావు, ఎస్. కృష్ణ, డి.బ్రహ్మం, వి.సైదులు, పి.హుస్సేన్, పి.వెంకటరెడ్డి, నాగయ్య, చందర్‌రావు, వీరమల్లు, వీరయ్య, భిక్షం, ప్రసాద్, మల్లయ్య, రమణ, వెంకటి, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి ఆశయసాధనకు కృషిచేయాలి


కోదాడలో నివాళులర్పిస్తున్న నాయకులు


హుజూర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : సీపీఎం జాతీయ నాయకులు సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. సీతారాం ఏచూరి జయంతి వేడుకలను బుధవారం హుజూర్‌నగర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు హుస్సేన్, శీలం శ్రీను, యోన. వీరమల్లు, సోమయ్య, లింగమ్మ, వెంకన్న, వీరబాబు, వెంకటి, మల్లయ్య, పర్వతాలు, తిరపయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి సేవలు మరువలేనివి

కోదాడ: దేశంలో లౌకిక విలువలు పెంపొందించడానికి దివంగత నేత సీతారాం ఏచూరి చేసిన సేవలు మరువలేనివని సీపీఎం నాయకులు అన్నారు. బుధవారం కోదాడలోని కూగాయల మార్కెట్‌లో సీతారాం ఏచూరి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు, నాయకులు తిరపయ్య, బి.శ్రీను, సత్తిరెడ్డి, జంగపల్లి సాయికుమార్, శ్రీను, ఉపేందర్, వెంకన్న, రాంబాబు, సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

మునగాల: ప్రజాస్వామ్య వాది, పీడిత ప్రజల ఆశాజ్యోతి సీతారామ్ ఏచూరి ఆశయసాధనకు నేటి యువత కృషిచేయాలని సీపీఎం మండల కార్యదర్శి శ్రీరాములు కోరారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం సీతారామ్ ఏచూరి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బచ్చలకూరి స్వరాజ్యం, షేక్ సైదా, జూలకంటి విజయలక్ష్మి, మండవ వెంకటాద్రి, వీరబోయిన వెంకన్న, బొల్ల కృష్ణారెడ్డి, ఆరె.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గల సుందరి భిక్షయ్య భవనంలో బుధవారం సీతారాం ఏచూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ సీతారాం ఏచూరి త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల సైదయ్య, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి, నాయకులు వీరరాఘవయ్య, శ్రీనివాసు, వెంకయ్య, మట్టయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, నాగరాజు, వెంకన్న, సైదులు, శ్రీను, కృష్ణయ్య, పిచ్చయ్య, జ్యోతి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: మఠంపల్లిలోని బుధవారం సీతారాంఏచూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శాగంరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, పాండునాయక్, బాలునాయక్, సయ్యద్‌రన్‌మియా, వీరబ్రహ్మచారి పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాస్తారోకో

నడిగూడెం : చాకిరాలలోని 88 బై 7 సర్వే నంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన దళితులకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం చాకిరాల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ మండల కన్వీనర్ మిట్టగణుపుల మోష, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పందిటి నవీన్‌కుమార్, శ్రీను, స్వామి, కృష్ణ, జాకుబ్, ముత్యాలు, సురేష్, నమృత్, మైసయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

అసాంఘిక చర్యలకు పాల్పడొద్దు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఈనెల 17, 18వ తేదీల్లో జరిగే ముత్యాలమ్మ జాతరలో అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ చరమంద రాజు అన్నారు. ముత్యాలమ్మ జాతర సందర్భంగా గొడవల కేసులలో ఉన్నవారు, రౌడీలు, కేడీలు, గొడవలకు పాల్పడే వ్యక్తులు, అనుమానితులను, గంజాయి సేవించేవారిని బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ముత్యలమ్మ, కనదుర్గమ్మ జాతర ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి


కోదాడ రూరల్ : సనా ఇంజనీరింగ్ కళాశాలలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి



చిలుకూరు : మాట్లాడుతున్న సీఐ రజితారెడ్డి

కోదాడరూరల్, అనంతగిరి : డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని కోదాడ డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి సూచించారు. బుధవారం అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోదాడ పట్టణ పరిధిలో గల సనా ఇంజనీరింగ్ కళాశాలలో నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లా దారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ రజితారెడ్డి, అనంతగిరి ఎస్‌ఐ నవీన్‌కుమార్, కళాశాల డైరెక్టర్ నవమన్, కృష్ణారావు, నాగప్రసాద్, గోపిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోదాడ: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ మత్తు రహిత సమాజ నిర్మాణానికి కృషిచేయాలని కోదాడ కేఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవణారెడ్డి కోరారు. బుధవారం కళాశాలలో మత్తు పదార్థాలపై ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి వేముల వెంకటేశ్వర్లు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, యశోద, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, హెచ్ఎం బట్టు మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలుకూరు: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధచూపాలని కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి అన్నారు. బుధవారం చిలుకూరు శివారులోని మహాత్మా జ్యోతిరావు పూలే ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలు డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనార్థాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనంతరం డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సురేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మునగాల: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలలో నషా ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషిచేయాలంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్‌ఐ రామారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, పాఠశాల పీడీ ఆజాం బాబా, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బూర సైదయ్యగౌడ్, సిబ్బంది తతితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణలో భాగస్వాములు కావాలి

నడిగూడెం : మాదక ద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నడిగూడెం ప్రభుత్వ జూనియర్ ప్రిన్సిపాల్ డి.భానునాయక్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్.జానిపాషా, కర్నాటి శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దెదించాలి

హుజూర్‌నగర్ : బీసీల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న బీజేపీని గద్దె దించాలని సీపీఎం మండల కార్యదర్శి పి.హుస్సేన్ అన్నారు. బుధవారం మండలంలోని గోపాలపురంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకలు బిక్షం, వెంకటయ్య, వెంకటరెడ్డి, సైదులు, తిరపయ్య, కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

మఠంపల్లి: బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ బుధవారం సీపీఎం నాయకులు మఠంపల్లిలో డీటీకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎంజిల్లా కమిటీ సభ్యులు పాండునాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలు, జగన్‌మోహన్‌రెడ్డి, సయ్యద్‌రన్ మియా, అమరయ్య, దాట్ల వీరబ్రహ్మచారి సైదులు, స్వామి తదితరులుపాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో రాస్తారోకో చేస్తున్న నేతలు

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

మునగాల: మండలంలోని జగన్నాథపురం, కృష్ణానగర్, నరసింహులగూడెం, రేపాల, సీతానగరం, విజయరాఘవపురం, తాడువాయి, తాడువాయి తండ, వెంకట్రాంపురం, నేలమర్రి, మునగాల పాఠశాలల్లో బుధవారం టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.పాందురంగాచారి, ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు విక్రమ్‌రెడ్డి, హుస్సేన్, సభ్యులు తొగరు ప్రవీణ్, నాగార్జున, భాస్కర్, జి.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.